# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 10-12-2024** **సమయం : 1.20 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. మానవ హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉద్ఘాటించారు.
2. **రాష్ట్రంలో భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం రెవిన్యూ సదస్సులను నిర్వహిస్తోందని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు.**
3. **వ్యర్థాల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్‌లను త్వరలో కాకినాడ, నెల్లూరులలో ఏర్పాటు చేస్తామని పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ వెల్లడించారు.**
4. **పోలవరం ప్రాజెక్టు దయాఫ్రం వాల్ నిర్మాణ పనులను వచ్చే నెల నుంచి ప్రారంభిస్తున్నామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.**
5. **రాష్ట్రంలోని సంక్షేమ వసతిగృహాల మరమ్మతులకు రాష్ట్ర ప్రభుత్వం 133 కోట్ల రూపాయలను మంజూరు చేసింది.**

==========================

మానవ హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉద్ఘాటించారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా ఈరోజు ఢిల్లీలో జాతీయ మానవ హక్కుల సంఘం నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రపతి ప్రసంగించారు. మానవ హక్కులకు భారతదేశం ఒక ఆదర్శవంతమైన ఉదాహరణగా నిలుస్తోందన్నారు.దేశంలో పేదరిక నిర్మూలన కోసం కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని రాష్ట్ర పతి పేర్కొంటూ,

..వాయిస్.. 32.. సెకన్లు

--------------------------

రాష్ట్రంలో భూ సమస్యలను పరిష్కరించే లక్ష్యంతో ప్రభుత్వం రెవిన్యూ సదస్సులను నిర్వహిస్తోందని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం పొంగూరులో ఈ రోజు జరిగిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, భూములకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు ఉన్నా ప్రజలు రెవెన్యూ సదస్సులలో అధికారుల దృష్టికి తీసుకువచ్చి వాటిని పరిష్కరించుకోవాలని సూచించారు 33 రోజులపాటు ఈ

సదస్సులు జరుగుతాయని మంత్రి తెలియజేస్తూ..

..వాయిస్ .. 31 సెకన్లు

---------------------------

స్మార్ట్ ఇండియా 2024 హ్యాకథాన్‌లో భాగంగా ఏలూరు జిల్లా నూజివీడులోని రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్- ఆర్‌జీయుకేటీకు చెందిన విద్యార్థుల బృందం రూపొందించిన ప్రాజెక్టు ఎంపికైందని ఆ సంస్థ డైరెక్టర్ ఎస్.అమరేంద్ర కుమార్ తెలిపారు. ఈఈఈ శాఖకు చెందిన విద్యార్థుల బృందం స్మార్ట్ ఆటోమేషన్ సమస్యా ప్రకటనపై రూపొందించిన ప్రాజెక్ట్ దేశవ్యాప్తంగా మొదటి 5 జట్లలో ఎంపికైందని తెలిపారు. ఈ నెల 12,13 తేదీల్లో మైసూరులో జరిగే హ్యాకథాన్‌లో ప్రదర్శన ఇవ్వనున్నారని తెలిపారు.

---------------------------

వ్యర్థాల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్‌లను త్వరలో కాకినాడ, నెల్లూరులలో ఏర్పాటు చేస్తామని పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ వెల్లడించారు. గుంటూరులోని జిందాల్ విద్యుత్ ప్లాంట్‌ను స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్‌తో కలసి ఆయన ఈరోజు పరిశీలించారు. ప్లాంట్ నిర్వహణ, ఇతర వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ,

వాయిస్.. 34 సెకన్లు..

---------------------------

పోలవరం ప్రాజెక్టులో కీలకమైన డయాఫ్రం వాల్ నిర్మాణ పనులను వచ్చే నెల రెండో తేదీన ప్రారంభిస్తున్నామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. విజయవాడలో పోలవరం ప్రాజెక్టు అధికారులతో నిన్న సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వచ్చే వారంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పోలవరం ప్రాజెక్టు పర్యటన చేపడతారని, అక్కడ ప్రాజెక్టు నిర్మాణ పనుల షెడ్యూల్‌ను ప్రకటిస్తారని తెలిపారు. ముందస్తు కార్యాచరణ ప్రణాళికల మేరకు.. డయాఫ్రం వాల్ నిర్మాణ పనులు 600 మీటర్లకు చేరుకున్న తర్వాత, సమాంతరంగా ఎర్త్ కమ్ రాక్‌ఫిల్ డ్యాం పనులను కూడా ప్రారంభించాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

---------------------------

రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ వసతిగృహాల్లో మరమ్మతు పనులకు రాష్ట్ర ప్రభుత్వం సుమారు 133 కోట్ల రూపాయలను మంజూరు చేస్తూ సాంఘిక సంక్షేమశాఖ ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 810 వసతిగృహాల్లో ఈ నిధులతో మరమ్మతు పనులను చేపట్టనున్నారు. జనవరి నెలాఖరులోగా పనులను పూర్తి చేయాలని ప్రభుత్వం అధికారులకు సూచించింది.

---------------------------

సైబర్ నేరాలపై అవగాహనా వారోత్సవాలలో భాగంగా 'సైబల్ వేలార్' పేరుతో లఘు చిత్ర పోటీలను నిర్వహిస్తున్నామని గుంటూరు జిల్లా ఎస్పి ఎస్.సతీష్ కుమార్ తెలిపారు. గుంటూరులో ఎస్పీ పాత్రికేయులతో మాట్లాడుతూ, సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు అవగాహనా కల్పించేందుకు ఈ నెల 23 వరకు అవగాహనా వారోత్సవాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. సైబర్ నేరాలు ఎలా జరుగుతాయి అనే అంశంపై

ఈ పోటీలు నిర్వహిస్తున్నామని  సతీష్ కుమార్ తెలుపుతూ,

వాయిస్  32  సెకన్లు

---------------------------

స్మార్ట్ ఇండియా హ్యాకథాన్- 2024  తుది పోటీలను  తిరుపతిలోని భారతీయ సాంకేతిక విజ్ఞాన సంస్థ- ఐఐటీలో రేపు, ఎల్లుండి  నిర్వహించనున్నట్లు ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ కేఎన్ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. దేశ అభివృద్ధిలో భాగస్వామ్యులుగా  కొత్తతరం ఇంజినీర్లు, వ్యవస్థాపకులను పెంపొందించేందుకు  ఈ పోటీలు దోహదపడతాయని వివరించారు. హ్యాకథాన్‌లో  దేశవ్యాప్తంగా ఉన్న ఆరుగురు ప్రతిభావంతులైన కళాశాల విద్యార్థులతో పోటీలు జరగనున్నాయన్నారు. ఆయుష్ మంత్రిత్వ శాఖ గుర్తించిన నాలుగు క్లిష్టమైన సమస్యలకు పరిష్కారాలను రూపొందించేందుకు వారు ఈ పోటీల్లో  పాల్గొంటున్నారని తెలిపారు. ప్రతి సమస్యకు పరిష్కారాన్ని కనుగొన్న విజేతలను కేంద్రప్రభుత్వం నగదు బహుమతులతో సత్కరిస్తుందని వెల్లడించారు.

---------------------------

మారుమూల ప్రాంతాల్లోని గ్రామాలకు  రహదారి సౌకర్యాన్ని కల్పిస్తున్నామని చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ తెలిపారు.  చిత్తూరుజిల్లా గుడిపాల మండలంలోని ఎం.సి.ఆర్ క్రాస్  రోడ్డును జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌తో కలిసి ఈరోజు ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జగన్మోహన్ మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం నిధులను విడుదల చేసిందని..ఆ నిధులతోనే చిత్తూరుజిల్లాలోని మారుమూల ప్రాంతాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు.

---------------------------

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం స్థిరంగా కొనసాగుతున్నట్లు అమరావతి  వాతావరణ  కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో రేపటి నుండి 3 రోజుల పాటు కోస్తా, రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈరోజు  అల్లూరి సీతారామరాజు, కాకినాడ, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ, పశ్చిమగోదావరి, కృష్ణా, శ్రీ పొట్టి శ్రీరాములునెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి, వైఎస్సార్ జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది.,

=====================